GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 06-03-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న వైద్యం పట్ల ప్రజలకు నమ్మకం కలిగించాలి..

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ఆసుపత్రిలో అర్ధరాత్రి వెళ్ళినా వైద్యులు అందుబాటులో ఉంటారనే నమ్మకం కల్పించాలి
- వైద్య సిబ్బంది మెరుగైన పని తీరుతో మార్పు సాధ్యం
- పాలేరు నియోజకవర్గంలో రెండు 100 పడకల ఆసుపత్రుల నిర్మాణం
- తిరుమలాయపాలెంలో పర్యటించి వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి
- శంకుస్థాపన చేసి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన మంత్రి పొంగులేటి




**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో**

ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న వైద్యం పట్ల ప్రజలలో నమ్మకం కలిగించాలని రాష్ట్ర రెవెన్యూ సమాచార గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం తిరుమలాయపాలెంలో పర్యటించి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి సుమారు 26 కోట్లతో నిర్మించనున్న వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసి, 39 మంది కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలో 26 కోట్ల వ్యయంతో 100 పడకల ఆసుపత్రి నిర్మిస్తున్నామని అన్నారు. గిరిజనులు అధికంగా ఉండే ఈ మండలం లో ఎటువంటి అత్యవసర వైద్య సహాయానికి అయినా ఖమ్మం వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇక్కడ ప్రసవాలకు అవసరమైన వసతులు కల్పించి స్టాఫ్ నియామకం చేశామని అన్నారు.

2లో

## రాజ్యసభ అభ్యర్థిగా ఎంపికైన వేమ్ నరేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన భువనగిరి ఎంపీ చామల

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 05** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ముఖ్యమంత్రి అనుముల రేవంతరెడ్డి సలహాదారు వేమ్ నరేందర్ రెడ్డిని రాజ్యసభ అభ్యర్థిగా ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం రోజున వారిని అసెంబ్లీ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసినారు.



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలి

- రోజువారీ ప్రగతి నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశం
- ప్రజా పాలనప్రగతి ప్రణాళికపై సమీక్ష సమావేశం
- అర్హులైన లబ్ధిదారులకు పథకాల అందజేతే లక్ష్యం
- మార్చి 6 నుంచి 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ
- పది అంశాలపై శాఖల వారీగా కార్యక్రమాలు
- గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు సమన్వయంతో అమలు
- మార్చి 6 న మెదక్‌లో ఉమ్మడి జిల్లా స్థాయి మంత్రుల సమీక్ష

5లో

### ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న వైద్యం పట్ల


# ప్రజలకు నమ్మకం కలిగించాలి..



100 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తయిన తర్వాత జిల్లా ఆసుపత్రిని మరిపించే విధంగా అన్ని వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. విద్యా, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందని ఆసుపత్రిలో వైద్యులు అర్ధ రాత్రి వెళ్ళినా అందుబాటులో ఉంటారనీ నమ్మకం కల్పించాలని అన్నారు. వైద్యులు స్థానికంగా అందుబాటులో ఉండాలని ఇటీవలే ఇల్లెందు చర్ల పినపాక పర్యటనలో ప్రభుత్వ ఆసుపత్రులు పరిశీలిస్తే ఆశ్చర్యం కలిగిందని అక్కడ సిబ్బంది మంచి పని తీరుతో అద్భుత ఫలితాలు వస్తున్నాయని అన్నారు. కూసుమంచి తిరుమలాయపాలెం మండలాల్లో ఆసుపత్రి అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వైద్యులు ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని కాపాడుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే వైద్య సిబ్బందికి ప్రత్యేక బహుమతులు పాలేరు నియోజకవర్గంలో అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. పాలేరు నియోజక వర్గ పరిధిలో రెండు 100 పడకల ఆసుపత్రులను నిర్మించడంతోనే వైద్యానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత తెలుస్తుందని అన్నారు. డిసెంబర్ 2026 నాటికి 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి కావాలని, వైద్య శాఖలో పనిచేసే సిబ్బంది తిరుమలాయపాలెం హెడ్ క్వార్టర్ లో నివసించాలని అన్నారు. జిల్లా ఉన్నతాధికారులు ఆసుపత్రులను నిరంతరం తనిఖీ చేస్తూ వాటి పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. లిఅదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తిరుమలాయపాలెంలో ఉన్న 30 పడకల ఆసుపత్రినీ 100 పడకలకు విస్తరిస్తున్నామని, దీనిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవడం వల్ల ఖమ్మం ఆసుపత్రిపై ఒత్తిడి తగ్గుతుందన్నారు. 6 నెలల నుంచి ఇక్కడ ప్రసవాలు కూడా పెరుగుతున్నాయని అదనపు కలెక్టర్ తెలిపారు. అనంతరం 39 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డి.సి.హెచ్.ఎస్. డా. రాజశేఖర్, హౌసింగ్ పీడీ శ్రీనివాస్, డిప్యూటీ డి.ఎం.అండ్.హెచ్.ఓ. డా. చందు నాయక్, హాస్పిటల్ సూపరింటెండెంట్, వైద్య శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు, ఎంపీడీఓ సిలాబ్ సాహెబు, తహసిల్దార్ విల్సన్, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రూ.25కోట్లతో ఉడాయింపు

వనస్థలిపురం, మార్చి 5 : అధిక వడ్డీ ఆశ చూపి, సామాన్యులు, మధ్యతరగతి ప్రజలను టార్గెట్ చేసి రూ.లక్షల్లో వసూలు చేసిన ఓ ఘరానా లేడీ రూ. 25కోట్లకు పైగా వసూలు చేసి ఉడాయించిన ఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. కమలానగర్‌లో ఉన్న తన సొంత ఇంటిని ఒకరికి అగ్రిమెంట్ చేసి, మరొకరికి సేల్ డీడ్ చేసింది. ఇల్లు తమదంటే తమదని ఇరు వర్గాలు ఘర్షణకు దిగడంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. డబ్బులు దండుకున్న సదరు మహిళ మాత్రం ఎవరికి దొరకకుండా తిరుగుతోంది. భర్త, కూతురును అమెరికాకు పంపించి ఆమె మాత్రం జల్సాలు చేస్తోందని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బంధువులు, స్నేహితుల వద్ద నుంచి తెచ్చి డబ్బులు ఇచ్చామని, తమకు ఆత్మహత్యే శరణ్యమని బాధితులు పేర్కొంటున్నారు. వనస్థలిపురం కమలానగర్‌లో ఉండే బద్దం జ్యోతిరెడ్డి వనస్థలిపురం ప్రాంతంలో బాగా పరిచయాలు, పలుకుబడి ఉంది. రాజకీయంగా, సామాజికంగా ప్రజల్లో తిరుగుతూ ఉండేది. భర్త ఓ ప్రైవేటు స్కూల్‌లో టీచర్‌గా పని చేసేవాడు. జ్యోతిరెడ్డి స్థానికంగా ఉన్న కొంతమందికి రూ.10వరకు వడ్డీ ఇచ్చేలా అప్పులు తీసుకుంది. రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి పెడుతున్నానని నమ్మించి ఒక్కొక్కరి వద్ద నుంచి లక్షల్లో వసూలు చేసింది. కొంత మంది రూ.3 కోట్ల వరకు కూడా ఇచ్చినట్లు బాధితులు పేర్కొంటున్నారు. కొన్ని రోజులు వడ్డీ సరిగ్గా చెల్లించిన జ్యోతిరెడ్డి ఆ తర్వాత మరి కొంత డబ్బు కావాలని లక్షల్లో అప్పు చేసింది. బాధితులు తమ డబ్బు ఇవ్వాలని అడిగితే రేపు, ఎల్లుండి అంటూ గడిపింది. దీంతో బాధితుల నుంచి ఒత్తిడి పెరగడంతో కమలానగర్‌లో తన సొంత ఇల్లు ఖాళీ చేసి వెళ్లిపోయింది. దీంతో బాధితులు ఆమె ఇంటి గేట్‌పై కనబడుటలేదు అని ఫ్లెక్సీ కూడా అంటించి నిరసన తెలిపారు. తన ఇంటిని సుజిత్ అనే వ్యక్తికి సేల్ అగ్రిమెంట్ చేసింది. ఆ తర్వాత ఇబ్రహీంపట్నం ప్రాంతానికి చెందిన రామకృష్ణారెడ్డికి సేల్‌డీడ్ చేసింది. కిలేడీ చేసిన మోసంపై పలువురు బాధితులు పోలీసులను ఆశ్రయించినట్లు సమాచారం. జ్యోతిరెడ్డి ఇంట్లో అగ్రిమెంట్ చేసుకున్న సుజిత్ బంధువులు ఉంటున్నారు. కాగా బుధవారం రాత్రి సేల్ డీడ్ చేసుకున్న రామకృష్ణారెడ్డి ఇల్లు తమకు రిజిస్ట్రేషన్ అయ్యిందని, ఇంటిని తమకు ఇవ్వాలని అడిగారు. ఇరు వర్గాలు గొడవలు పడ్డారు. స్థానికుల సమాచారంతో రంగప్రవేశం చేసిన పోలీసులు అక్కడున్న వారిని పంపించి వేశారు. ఇరు వర్గాలను పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లారు.



## లో లెవెల్ రోడ్డుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

**వర్షాకాలంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం**

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** సూర్యాపేట నుండి మహబూబాబాద్ కు వెళ్లే ప్రదాన రహదారిపై మండల పరిధిలో ఉన్న లో లెవెల్ రోడ్డు ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.వానాకాలం వచ్చిదంటే పెదనెమిల గ్రామం నుంచి ఇతర గ్రామాలకు రాకపోకలు పూర్తిగా స్తంభించి పోతున్నాయి.పెదనెమిల నుండి బిక్కుమళ్ళ వెళ్లే ప్రదాన రహదారిపై గోరెంకల వాగు గుండా వచ్చే నీటి ప్రవాహం రోడ్డు పై నుండి ప్రవహించడంతో రవాణా సౌకర్యాలు పూర్తిగా స్తంభించిపోతున్నాయి.దిర్శనపెల్లి నుండి పెదనెమిల వెళ్ల రహదారిపై లో లెవెల్ రోడ్డు , పెదనెమిల నుండి కొత్త తండా కు వెళ్లే రహదారి ఎర్రనడవ వద్ద నీటి ప్రవాహం ఉద్ధృతంగా రావటంతో రాకపోకలు నిలిచిపోతున్నాయి ఈ ప్రాంతాలలో వర్షాకాలంలో నేటి ప్రవాహంలో ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా రహదారులను మూసివేశారు.ఇంత జరిగినా అధికారులు ప్రజాప్రతినిధులు పట్టింపు లేకపోవటం విచారకరం. వర్షాకాలంలో సమీపంలోని వాగు పొంగిపొర్లినప్పుడు రోడ్డు పూర్తిగా మునిగిపోవడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయని వారు తెలిపారు. దీంతో విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడం, రైతులు పొలాలకు వెళ్లడం, అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు చేరుకోవడం కూడా కష్టంగా మారుతోందని పెదనెమిల గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రతి సంవత్సరం వర్షాలు పడినప్పుడు ఇదే సమస్య ఎదురవుతోందని, ప్రజలు ప్రాణాలను పణంగా పెట్టి రోడ్డు దాటాల్సి వస్తోందని రోడ్డుపై పాకురు పట్టి ప్రమాదాలు జరిగిన సందర్భాలు అనేకం ఉన్నాయని మాజీ ఎంపీపీ కాసోజు సుమలత మధనాచారి తెలిపారు.ప్రస్తుతం నూతన రోడ్డు నిర్మాణం జరుగుతున్నందున లో లెవెల్ ఉన్నచోట బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని అధికారులను కోరారు.

## రిటైర్డ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌కు సైబర్ నేరగాళ్ల భారీ టోకరా

సైబర్ నేరగాళ్ల ఆగడాలకు అడ్డూఅదుపూ లేకుండా పోతుంది. డిజిటల్ అరెస్ట్‌ల పేరుతో భారీ మొత్తంలో సైబర్ నేరాలకు పాల్పడుతూ జేబులను గుల్ల చేస్తూ.. బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్టులపై ఎంత అవగాహన కల్పిస్తున్నా చాలా మంది ఈ ట్రాప్‌లో పడుతూ తమ డబ్బునంతా పోగొట్టుకుంటున్నారు. ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ రిటైర్డ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడ్డారు. సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్ట్ పేరుతో సదరు వ్యక్తి నుంచి రూ.98,888 కాజేశారు. ఈ ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ముందస్తు జాగ్రత్తలతో హై రిస్క్ గర్భధారణల్లోనూ సురక్షిత ప్రసవం

- హై రిస్క్ ప్రెగ్నెన్సీలపై అప్రమత్తంగా ఉండాలి
- గర్భధారణలో ఆరోగ్య సమస్యలపై జాగ్రత్తలు అవసరం
- రెగ్యులర్ చెకప్‌లతో హై రిస్క్ గర్భధారణలు నియంత్రణలోకి
- గర్భిణీలు నెలనెలా చెకప్ చేయించుకోవాలి: డా. జి. భవ్య

**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 05:** ఈ రోజుల్లో జీవనశైలి మార్పులు, ఆలస్యమైన వివాహాలు, షుగర్, బీపీ వంటి దీర్ఘకాలిక వ్యాధుల పెరుగుదల కారణంగా హై రిస్క్ గర్భధారణలు అధికమవుతున్నాయని చందనగర్ మెడికవర్ ఆసుపత్రి కన్సల్టెంట్ ఒబ్స్టెట్రిషన్ అండ్ గైనకాలజిస్ట్ డా. జి. భవ్య తెలిపారు. సాధారణ గర్భధారణతో పోలిస్తే తల్లి లేదా గర్భంలోని శిశువు ఆరోగ్యానికి ఎక్కువ ప్రమాదం ఉండే పరిస్థితిని హై రిస్క్ ప్రెగ్నెన్సీగా పరిగణిస్తామని ఆమె వివరించారు. 18 ఏళ్ల లోపు లేదా 35 ఏళ్ల పైబడిన వయస్సులో గర్భధారణ, డయాబెటిస్, అధిక రక్తపోటు, థైరాయిడ్ సమస్యలు, గుండె మరియు మూత్రపిండాల వ్యాధులు, గతంలో గర్భస్రావాలు లేదా ప్రీటర్మ్ డెలివరీ, జంట గర్భధారణ (ట్విన్స్), తీవ్రమైన రక్తహీనత వంటి కారణాలు హై రిస్క్ గర్భధారణలకు దారితీస్తాయని చెప్పారు. తీవ్రమైన తలనొప్పి, కాళ్ల వాపు, ఆకస్మిక బరువు పెరగడం, రక్తస్రావం, పొత్తికడుపు నొప్పి,




బిడ్డ కదలికలు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని డా. భవ్య సూచించారు. “హై రిస్క్ గర్భధారణ అనేది ప్రమాద సూచిక మాత్రమే కానీ తీర్పు కాదు అని అన్నారు. ఆధునిక వైద్య సదుపాయాలు, రెగ్యులర్ స్కానింగ్, రక్తపరీక్షలు, ఫీటల్ మానిటరింగ్ ద్వారా చాలా క్లిష్టమైన కేసుల్లో కూడా సురక్షిత ప్రసవం సాధ్యమవుతోందని తెలిపారు. గర్భిణీలు ప్రతి నెల చెకప్‌ను మిస్ కాకుండా చేయించుకోవడం అత్యంత ముఖ్యము” అని తెలిపారు. రెగ్యులర్ యాంటెనేటల్ చెకప్‌లు చేయించుకోవడం, సమతుల ఆహారం తీసుకోవడం, ఐరన్, కాల్షియం మాత్రలు వినియోగించడం, రక్తపోటు మరియు షుగర్ నియంత్రణలో ఉంచుకోవడం, మానసిక ఒత్తిడి తగ్గించడం వంటి జాగ్రత్తలు తీసుకుంటే హై రిస్క్ గర్భధారణల్లో కూడా తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉండవచ్చని ఆమె పేర్కొన్నారు.

# ఉపాధ్యాయుల ఆత్మగౌరవం దెబ్బతీసేలా విద్యా కమిషన్ నివేదిక

- పి ఆర్ టి యు టీఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు పుష్పవతి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్ కర్నూల్ ):** తెలంగాణ విద్యా కమిషన్ చేసిన కొన్ని సూచనలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పి ఆర్ టి యు టి ఎస్ నాగర్‌కర్నూల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు పుష్పవతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. సాయిరెడ్డి తెలిపారు. గౌరవ అధ్యక్షుడు అమర్ సింహ్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సోషల్ మీడియా కన్వీనర్ శివరామకృష్ణ గౌడ్ సంయుక్తంగా గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. భవిష్యత్ పౌరులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని, సమాజ నిర్మాణంలో వారి సేవలు అమూల్యమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు ఇచ్చే వేతనం అనేది దేశ భవిష్యత్తుకు పెట్టుబడిగా భావించాలని అన్నారు. మానవ వనరులను తయారు చేసే ముఖ్యమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని పేర్కొన్నారు. తెలంగాణ విద్యా విధానం2026 పేరుతో విద్యా కమిషన్ సమర్పించిన నివేదిక రాష్ట్ర విద్యా ప్రగతికి కొత్త దిశానిర్దేశం చేయాల్సి ఉన్నప్పటికీ, అందులో ఉపాధ్యాయుల వేతనాలు, ప్రమోషన్లు, నియామకాలపై చేసిన వ్యాఖ్యలు ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని అసహనం వ్యక్తం చేశారు. విద్యా గణాంకాల ఆధారంగా మదింపు చేయడం వల్ల విద్యారంగంలో అనారోగ్యకరమైన పోటీ పరిస్థితులు



ఏర్పడతాయని పేర్కొన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఒక ప్రధానోపాధ్యాయుడు మరియు కనీసం నలుగురు ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రవాణా సౌకర్యం, డిజిటల్ విద్య, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత విద్య, పాఠశాలలలో మౌలిక వసతులు, వృత్తి విద్య, క్రీడా విద్య వంటి అంశాలను బలోపేతం చేసి విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడే విధంగా విద్యా విధానం ఉండాలని కోరారు. అదేవిధంగా రాబోయే నియామకాలలో కాంట్రాక్ట్ విధానం తీసుకురావడం, అప్రెంటిషిప్ విధానం కొనసాగించడం, రెగ్యులర్ నియామకాలను తగ్గించడం వంటి అంశాలు నిరుద్యోగ యువతను మరియు ఉపాధ్యాయులను అవమానించేలా ఉన్నాయని విమర్శించారు. కాబట్టి విద్యా కమిషన్ నివేదికలోని ఈ అంశాలను వెంటనే సవరిస్తూ, విద్యారంగ నిపుణుల సూచనలు తీసుకొని మార్పులు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# నిస్వార్థ ప్రజా సేవకుడు లయన్ చెన్న కిషన్ రెడ్డి

- జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు
- శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్):** నిరంతర ప్రజా సేవకుడిగా పేరుపొందిన లయన్ చెన్న కిషన్ రెడ్డి జన్మదిన వేడుకలు పలువురు ప్రముఖుల ఆధ్వర్యంలో కడ్తాల్ మండల కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, లయన్ చెన్న కిషన్ రెడ్డిని పూలమాలలు, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాజీ సర్పంచ్ మాట్లాడుతూ.. చెన్న కిషన్ రెడ్డి సమాజ సేవలో ఎప్పటికప్పుడు ముందుండి పలు సేవా కార్యక్రమాలను లయన్స్ క్లబ్ ద్వారా నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న నిస్వార్థ సేవకుడని అన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా “మీల్స్ ఆన్ వీల్స్” కార్యక్రమం ద్వారా అవసరమైన వారికి ఆహారం అందించడం, పేద ప్రజల కోసం ఉచిత హెల్త్ క్యాంపులు నిర్వహించడం, ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేయించడం వంటి కార్యక్రమాలు నిరుపేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా పాడి పరిశ్రమ అభివృద్ధికి ఆయన అందించిన సేవలు వెలకట్టలేనివని,రైతులకు మార్గదర్శకత్వం ఇవ్వడం, వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు ఉచిత అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం వంటి సేవా కార్యక్రమాలు నేటి యువతకు ఆదర్శప్రాయంగా నిలిచాయని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి నిస్వార్థంగా సేవ చేస్తున్న చెన్న కిషన్ రెడ్డి భవిష్యత్తులో మరింత సేవా కార్యక్రమాలు చేపట్టాలని మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి ఆకాంక్షించారు. ప్రజలకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ డా. మహేందర్ రెడ్డి, జోన్ చైర్మన్ జూలూరి లింగయ్య, జూలూరి రమేష్, ఐనవోలు మహేందర్ రెడ్డి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.






# సూరారం గ్రామంలో ప్రొసీడింగ్స్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామపంచాయతీ ఆవరణలో మొదటి విడతలో మంజూరైన 18 ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ డిస్ట్యూషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడతలో మంజూరైన లబ్ధిదారులకు గ్రామపంచాయతీ పాలకవర్గం చేతుల మీదుగా ప్రొసీడింగ్స్ డిస్ట్రిబ్యూషన్ మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకల శంకరమ్మ, ఉప సర్పంచ్ చల్ల చిన్నన్న, వార్డు సభ్యులు ఓడేటి లక్ష్మారెడ్డి, చల్ల మహేష్ రెడ్డి, రవి సాగర్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని...

- ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖర్జూర పండ్ల పంపిణీ..

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా కడ్తాల్, ఆమనగల్, మాడుగుల, తలకొండపల్లి, కల్వకుర్తి, వెల్దండ మండలాల్లో దాదాపు 3,600 కు పైగా ముస్లిం మైనారిటీ కుటుంబాలకు ఖర్జూర పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ... శాంతి, ప్రేమ, ఐక్యతకు ప్రతీకగా నిలిచే పవిత్ర రంజాన్ మాసం.ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక స్ఫూర్తిని కలిగిస్తుందని అన్నారు. ఈ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులు ఆచరించే ఉపవాస దీక్షలు ఆత్మశుద్ధికి, ఆధ్యాత్మిక సాధనకు నిదర్శనమని తెలిపారు. ప్రతి రోజు ఉపవాసాలు ఆచరిస్తూ మనసును పవిత్రంగా ఉంచుకోవడం, ప్రేమ, కరుణ, దానం వంటి గొప్ప విలువలను ఆచరణలో పెట్టడం రంజాన్ మాసం గొప్పతనమని, ఈ పవిత్ర సమయంలో తనవంతు చిరు కానుకగా ముస్లిం మైనారిటీ సోదరులకు ఖర్జూర పండ్లను పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. మైనారిటీ సోదరుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ తనవంతు తోడ్పాటును అందిస్తానని చెప్పారు. పవిత్ర రంజాన్ మాసం ప్రతి ఇంట్లో ఆనందం, శాంతి, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలలో స్థానిక ముస్లిం మైనార్టీ నాయకులతో పాటు

ఆయా మండలాల ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, రఘు, లింగం, గణేష్, యాదయ్య, విజయ్, శ్రీపతి, శేఖర్, నాగిళ్ళ శివ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.







# ఫోటోగ్రాఫర్స్ నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షుడిగా గంగపురం సాయి గౌడ్
- ప్రధాన కార్యదర్శి గా మందుగుల సాయికిరణ్

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 05(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల ఫోటో &వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడిగా గంగాపురం సాయి గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మందుగుల సాయికిరణ్, ఉపాధ్యక్షులుగా ఉదావత్ దినేష్, కోశాధికారిగా నీళ్ల శివ,ప్రచార కార్యదర్శిగా నూతి సైదులు, సహాయ కార్యదర్శిగా నీళ్ల కిరణ్,చిలివేర్ శేఖర్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు పాలకుర్ల యాదయ్య, ఎస్కే పాషా, కొండ శ్రీకాంత్, ఓరుగంటి లింగస్వామి,అలాగే ఫోటో గ్రాఫర్స్ నీళ్ల రాజు గౌడ్,వంగరి సాయి,బొంగు మధు,మొగిలిపాక రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి పురంలో వైభవంగా శ్రీ శ్రీ పోచమ్మ దేవాలయం 8వ వార్షికోత్సవం

**అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా ఉండాలి: మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్.**

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్):** మైలర్ దేవ్ పల్లి డివిజన్, పరిధిలోని పద్మశాలి పురంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ దేవాలయ 8వ వార్షికోత్సవం గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగింది. వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా తెల్లవారుజాము నుంచే అమ్మవారికి విశేష అభిషేకాలు, అలంకరణలు చేశారు. లోక కల్యాణార్థం అర్చకుల ఆధ్వర్యంలో చండీ హోమం నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ టి. ప్రేమ్ దాస్ గౌడ్ విచ్చేశారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోచమ్మ అమ్మవారి కృపతో ఈ ప్రాంత ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరారు . ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించడం అభినందనీయమన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులందరికీ అన్న వితరణ గావించారు. భక్తులకు స్వయంగా ప్రసాదాన్ని వడ్డించి నిర్వాహకులు తమ సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కాశీగారి యాదగిరి, యంజాల మహేష్ రాజ్ , ఏర్వ సత్యనారాయణ, రుద్రాల మహేష్, బొల్ల వెంకటేష్, బొల్ల లక్ష్మినారాయణ, సారంగా రవి, సంగ్గిశెట్టి రవి, బసప్ప, ఏలాప్ప, కొంపల్లి జగదీష్, దొంత రాజు, కోట శ్యాం కుమార్, సామల యాదయ్య, సోమయ్య, గోంత్యాల శ్రీనివాస్, యంజాల శేఖర్, మదనాల నరసింహరాజు, కాశీ గారి వెంకటేష్, ఎర్ర నవీన్ తదితరులతో పాటు శివ మార్కండేయ భజన మండలి సభ్యులు మరియు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



# తారా ప్రభుత్వ కళాశాలలో రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభం

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 05:** సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ కళాశాలలో జీవశాస్త్రం మరియు కంప్యూటర్ విభాగాల ఆధ్వర్యంలో "ది ఫ్యూచర్ ఆఫ్ లైఫ్ సైన్స్: కంప్యూటేషనల్ ఇంటెలిజెన్స్ అండ్ బయోలాజికల్ రీసెర్చ్" అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపారు. సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా విభాగం సంయుక్త డైరెక్టర్లు ప్రొఫెసర్ బాలభాస్కర్, ప్రొఫెసర్ రాజేంద్ర సింగ్ ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తారా ప్రభుత్వ కళాశాలలో జాతీయ సదస్సు నిర్వహించడం అభినందనీయమని, జీవశాస్త్ర రంగంలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా ఈ అంశాన్ని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. సాంకేతిక సెషన్లలో నిపుణుల సూచనలను ఉపయోగించుకొని సదస్సును విజయవంతం చేయాలని కోరారు. సదస్సులో భాగంగా మొదటి రోజు నిర్వహించిన టెక్నికల్ సెషన్లలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ మంజరి కిరణ్ "సిస్టమ్స్ అండ్ కంప్యూటేషనల్ బయాలజీ", బయోకెమిస్ట్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శశికిరణ్ ఆధునిక కాలంలో జీవశాస్త్రంపై ప్రభావం, జేఎన్టీయూ సుల్తాన్‌పూర్ ప్రిన్సిపల్ మరియు కంప్యూటర్ సైన్స్



విభాగాధిపతి డాక్టర్ ఎస్. విశ్వనాథ మాట్లాడుతూ ఆధునిక పరిశోధనలు కంప్యూటేషనల్ ఇంటెలిజెన్స్‌పై ఆధారపడి ఉన్నాయని, భవిష్యత్తులో పరిశోధన రంగంలో ఇది కీలక మార్పులకు దారి తీస్తుందని తెలిపారు. ఈ జాతీయ సదస్సులో రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలల నుంచి వచ్చిన అధ్యాపకులు, పరిశోధకులు తమ పరిశోధనా పత్రాలను సమర్పించారు. సదస్సుకు మంచి స్పందన రావడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బృందం సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సదస్సు కన్వీనర్ డాక్టర్ నాగప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ మిథున్ కుమార్ రాథోడ్, వివిధ కళాశాలల అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 8 న 39వ నెల నెలా ఉచిత వైద్య శిబిరం

- 100 రూపాయలకే బీపీ షుగర్ మందులు
- వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు పిలుపు

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** నేలకొండపల్లి సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధర్ రావు (ఎన్.జి.ఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీన (ఆదివారం) స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో జరిగే 39 వ నెల నెలా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎన్జీఆర్ ఫౌండేషన్ కన్వీనర్ ఏటుకూరి రామారావు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవనంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్, గ్యాస్ట్రిక్ సమస్యలతో పాటు ఇతర సాధారణ జబ్బులకు కూడా ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. వైద్య శిబిరంలో డాక్టర్ డాక్టర్ రావెళ్ల రంజిత్ ఎంబిబిఎస్, ఎండి (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ రాజేష్ ఎంబిబిఎస్, డిఎన్బి, (ఈఎన్టి) చెవి ముక్కు గొంతు వైద్య నిపుణులు, డాక్టర్ అడపా జయశ్రీ ఎంబిబిఎస్, ఎంఎస్, ఆప్తాలజీ (నేత్ర వైద్య నిపుణుల రోగులకు వైద్య సేవలు అందిస్తారన్నారు. షుగర్ పరీక్షలు రెండు రోజులు ముందుగా చేయించుకుని రావాలన్నారు. బీపీ షుగర్, గ్యాస్ట్రిక్ రోగులకు వంద రూపాయలకే ఉచితంగా



మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. డాక్టర్ జయశ్రీ కంటి హాస్పిటల్ వారిచే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 6 గంటల నుండి 11 గంటల వరకు మాత్రమే వైద్య శిబిరం జరుగుతుందని ప్రజలు సకాలంలో హాజరై వైద్య సేవలు పొందాలని సూచించారు. పేదలకు వైద్యాన్ని మరింత అందుబాటులోకి తీసుకురావాలనే సేవా దృక్పథంతో నెలనెలా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మరింత సమాచారం కొరకు 9490098225, 9030897480, 9949592544, 9110364581 లను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కె.వి రామిరెడ్డి, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు, కట్టెకోల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# డిబిపల్లి పాఠశాలలో అలరించిన స్వపరిపాలన దినోత్సవం

- కొలువుదీరిన బుజ్జి అధికారులు, ఉపాధ్యాయులు..

**మర్రిగూడ (క్రైమ్ మిర్రర్):** మండలంలోని దామెర భీమనపల్లి ప్రాథమిక పాఠశాలలో, గురువారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలతో సందడిగా మారింది. విద్యార్థులు వివిధ ప్రభుత్వ అధికారుల పాత్రల్లో ఒదిగిపోయి, పరిపాలనా విధానంపై తమదైన ముద్ర వేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులని, భవిష్యత్తులో వారు చేపట్టబోయే బాధ్యతల పట్ల, అవగాహన కల్పించేందుకే ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యార్థి దశలోనే వృత్తిపరమైన బాధ్యతలను తెలుసుకోవడం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం, స్ఫూర్తి పెరుగుతాయని ఆయన ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే పాత్రలో బెల్లంకొండ కార్తీక్ గౌడ్, కలెక్టర్ పాత్రలో జిల్లా అఖిల్ చురుగ్గా వ్యవహరించారు. వారు గ్రామంలోని మహిళలతో



ముచ్చటించి సమస్యలను అడిగి తెలుసుకోవడమే కాకుండా, పాఠశాల మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడం విశేషం. వీరితో పాటు ఎమ్మార్వోగా దీప్తి, ఎంఈఓగా మౌనిక, ప్రధానోపాధ్యాయులుగా జిల్లా దీక్షిత్, జిల్లా లతీఫ్, సర్పంచ్‌గా టోనీ తదితర విద్యార్థులు, వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వర్తించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి, తరగతులు బోధించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై. మంజులత, కొండ శ్రీనివాస్, సభావత్ వెంకట్ కుమార్, మీనా ఉన్నారు..



## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం

**రాజాపేట, మార్చి 05(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట, మండలంలోని సింగారం గ్రామానికి చెందిన రాజాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1988- 89 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థి రేగొండ వరదరాజు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. గురువారం విషయం తెలుసుకున్న ఆ బ్యాచ్ పూర్వ విద్యార్థులు తోటి మిత్రుని కుటుంబాన్ని పరామర్శించి రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సట్టు తిరుమలేష్, సర్పంచ్ కొండా ప్రమీలపాండరి, మాజీ సర్పంచ్ కర్ల కరుణాకర్ రెడ్డి, నాయకులు కడవెరుగు శ్రీశైలం, జాప నర్సింలు, బాల నరసయ్య, ఎరువ సత్తిరెడ్డి, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మానవ ఎదుగుదలలో ఆరోగ్యానిదే ప్రథమ పాత్ర : పసునూరి బిక్షపతి చారి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** ఈ టీవీ, ఈనాడు ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 58 ప్రశాంతి హిల్స్ డివిజన్లో సిర్ల హిల్స్ కాలనీ ప్రాథమిక ఉన్నత పాఠశాల యందు విద్యార్థులకు ఆరోగ్య అవగాహన సదస్సు బాలాపూర్ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన స్థానిక మాజీ కార్పొరేటర్ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరంగా జీవనం కొనసాగించాలని దాని తగ్గట్టుగా మన చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని మన ఆరోగ్యాన్ని కాపాడుకున్నప్పుడే మన ఎదుగుదల ఉంటుందని మన పెద్దలు ఆరోగ్యమే మహాభాగ్యం అని మనకు తెలియజేశారని ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకుంటూ మీ చేతులను సరైన టైంలో శుభ్రంగా కడిగి ఉండాలని ఇంతటి మంచి కార్యక్రమం నిర్వహించిన ఈనాడు ఈటీవీ బృందానికి దీనికి సహకరించిన డాక్టర్లకు సుప్రవేజర్లకు ఆశా వర్కర్లకు స్కూల్ ఉపాధ్యాయుల బృందానికి విద్యార్థులకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజీ డాక్టర్ శ్రీనిధి, ప్రధానోపాధ్యాయులు కాంతారావు, హెల్త్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ సునీత రవీందర్ రెడ్డి ఏఎన్ఎం బాలమణి, వీణ, ఆశ వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన ఐలయ్య యాదవ్



**హైదరాబాద్, మార్చి05(క్రైమ్ మిర్రర్):**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్ హైదరాబాద్ అసెంబ్లీలో కలిశారు .కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థుల నామినేషన్ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాజ్యసభ కాండిడేట్స్ అభిషేక్ మహాన్వి ,వెశీ నరేందర్ రెడ్డి లకు కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసినారు .రాజ్యసభ సభ్యులుగా వెశీ నరేందర్ రెడ్డి అభిషేక్ మాన్వి ఎంపిక పట్ల ఐలయ్య యాదవ్ హర్షం వ్యక్తం చేశారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలి

- రోజువారీ ప్రగతి నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశం
- ప్రజా పాలనప్రగతి ప్రణాళికపై సమీక్ష సమావేశం
- అర్హులైన లబ్ధిదారులకు పథకాల అందజేతే లక్ష్యం
- మార్చి 6 నుంచి 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ
- పది అంశాలపై శాఖల వారీగా కార్యక్రమాలు
- గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు సమన్వయంతో అమలు
- మార్చి 6 న మెదక్‌లో ఉమ్మడి జిల్లా స్థాయి మంత్రుల సమీక్ష

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 05:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 99 రోజుల పాటు నిర్వహించనున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులు, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు కూడా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పారదర్శకంగా అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి నిర్ణీత కాలపరిమితిలో లక్ష్యాలను సాధించాల్సిన బాధ్యత ఉందన్నారు.

**పది అంశాలపై ప్రత్యేక కార్యాచరణ:**

మార్చి 6 నుంచి జూన్ 12 వరకు పది అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మార్చి 6 నుంచి 15 వరకు: పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్ల పరిష్కారంపై ప్రత్యేక డ్రైవ్ చేపడతారు. ఏప్రిల్ 6 నుంచి 11 వరకు: ఆరోగ్య శిబిరాలు, గర్భిణీలు మరియు చిన్నారులకు వైద్య పరీక్షలు, పోషకాహార అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఏప్రిల్ 13 నుంచి 18 వరకు: పోలీస్, రవాణా శాఖల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమాలు చేపడతారు. ఏప్రిల్ 20 నుంచి 25 వరకు: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక చర్యలు తీసుకుంటారు. ఏప్రిల్ 27 నుంచి మే 2 వరకు: బాలల రక్షణ, మత్తు పదార్థాల నిరోధంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. మే 4 నుంచి 9 వరకు: రైతులకు పంటల



సూచనలు, బీమా పథకాల వివరాలు, మట్టి పరీక్షలు నిర్వహిస్తారు. మే 11 నుంచి 16 వరకు: విద్య రంగంలో పాఠశాలల మౌలిక వసతులు, మధ్యాహ్న భోజన పథకం అమలు వంటి అంశాలను పర్యవేక్షిస్తారు. మే 18 నుంచి 23 వరకు: యువత, క్రీడలపై పోటీలు, యువజనోత్సవాలు, ఉపాధి మేళాలు నిర్వహిస్తారు. మే 25 నుంచి 30 వరకు: మహిళా సాధికారత, స్వయం ఉపాధి, బాల్య వివాహాల నిరోధంపై కార్యక్రమాలు చేపడతారు. జూన్ 1 నుంచి 12 వరకు: పర్యావరణ పరిరక్షణపై అవగాహన ర్యాలీలు, మొక్కల సంరక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ 99 రోజుల కార్యాచరణ గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ఐదు దశల్లో అమలు చేయబడుతుందని కలెక్టర్ తెలిపారు. మార్చి 6న మెదక్ జిల్లా కలెక్టరేట్‌లో ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయిలో గౌరవ మంత్రుల సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమాలపై రోజువారీ ప్రగతి నివేదికలను సమర్పించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమం అమలుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు, జడ్పీ సీఈఓ జానకిరెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి డా. శివప్రసాద్, డీఆర్డీఓ జ్యోతి, డీడబ్ల్యూఓ లలితకుమారి, జిల్లా వైద్యాధికారి డా. వసంతరావు, హౌసింగ్ పీడీ చలపతిరావు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

- జిల్లా కలెక్టర్ ప్రావిణ్య చేతుల మీదుగా క్రీడలు ప్రారంభం
- క్యారం, చెస్ ఆడి మహిళలను ప్రోత్సహించిన కలెక్టర్
- షటిల్ బ్యాడ్మింటన్, మ్యూజికల్ చైర్ పోటీలు
- విజేతలకు మార్చి 9న బహుమతులు

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 05:** టీఎన్జీవోస్ సంగారెడ్డి జిల్లా సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా ఉద్యోగినుల కోసం వివిధ క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగినులతో కలిసి కలెక్టర్ క్యారం, చెస్ వంటి క్రీడలను ఆడి వారిని ప్రోత్సహించారు. మహిళల్లో ఐక్యత, ఆత్మవిశ్వాసం మరియు ఆరోగ్యకరమైన పోటీ భావన పెంపొందించేందుకు ఈ క్రీడా కార్యక్రమాలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. మహిళా ఉద్యోగినుల కోసం షటిల్ బ్యాడ్మింటన్, మ్యూజికల్ చైర్, క్యారం, చెస్ తదితర క్రీడా పోటీలను నిర్వహించగా మహిళలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ జావిద్ అలీ, జిల్లా కార్యదర్శి వేల్పూరు రవి ఆధ్వర్యంలో జరిగింది. రాష్ట్ర మహిళా కార్యదర్శి నిర్మల రాజ కుమారి, సుధామణి సమన్వయంతో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మహిళల సాధికారతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి రంగంలో మహిళలు ముందుకు రావాలని వారు పేర్కొన్నారు. క్రీడల్లో విజేతలైన మహిళా ఉద్యోగినులకు మార్చి 9న బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాండు, సంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారిణి లలిత కుమారి, టీఎన్జీవోస్ సంఘం అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్, వెంకట్ రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, హెచ్‌డబ్ల్యూఓ రాష్ట్ర ఫోరమ్ అధ్యక్షులు భాస్కర్, పంచాయతీ సెక్రెటరీ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బలరాం, ప్రమోద్, సుధారాణి, నాగమణి, పద్మ, నర్సింలు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశం, యాదవ రెడ్డి, కృష్ణ, షకీల్, విజయ్ కుమార్, రమేష్, నాగేశ్వరరావు, జగన్, వెంకట్, సాయి, నాల్గవ తరగతి సంఘం అధ్యక్ష కార్యదర్శులు షరీఫ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





# ఆమనగల్లు 10వ వార్డు కౌన్సిలర్ ను సన్మానించిన సహృదయ ఫౌండేషన్ సభ్యులు

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (ఆమనగల్లు):** ఆమనగల్లు మున్సిపాలిటీలో ప్రజలచే నూతనంగా ఎన్నుకోబడిన 10వ వార్డు విఠాయిపల్లి కౌన్సిలర్ కె.అనిత శ్రీనివాస్ రెడ్డిని గురువారం సహృదయ ఫౌండేషన్ సభ్యులు పూలమాలలతో శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. చిన్ననాటి మిత్రుడు కోగూరి శ్రీనివాస్ రెడ్డి ఆమనగల్ మున్సిపాలిటీలో ఏకైక కాంగ్రెస్ కౌన్సిలర్ గా గెలిచిన శుభ సందర్భంగా సహృదయ ఫౌండేషన్ సభ్యులు తమ ఆనందాన్ని వారితో పంచుకొని, శ్రీనివాస్ రెడ్డి రాజకీయ జీవితంలో మరెన్నో రాజకీయ పదవులను అలంకరించాలని ఆశాభావాన్ని ఆనందాన్ని వ్యక్తం చేశారు. కౌన్సిలర్ కే.అనిత శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. నా శక్తి మేర సహృదయ ఫౌండేషన్ కు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ ప్రతి కష్టంలో ప్రతి సంతోషంలో పాలు పంచుకుంటానని అన్నారు. అనంతరం మిత్రులందరికీ హోలీ వేడుకలను, సుఖసంతోషాల నడుమ ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సంద వేణు గోపాల్, రవి ప్రసాద్, రేగట్టి శ్రీనివాస్, చింతోజు రవి కిరణ్, బావండ్ల రమేష్, శంకరయ్య, గంగిశెట్టి వెంకటేష్, అవ్వారి పాండు, చెరుకు జనార్ధన్, ఏలే శివ కుమార్, గోజే ఆనంద్, సత్యంగౌడ్, రామచంద్రయ్య, గుర్రం కేశవులు, గుజ్జరి పాండు, అమర్నాథ్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన ఎస్ఎఫ్ఐ పదవ తరగతి జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన పదో తరగతి జిల్లాస్థాయి ట్యాలెంట్ టెస్ట్ కు వివిధ మండలాల నుంచి మండలానికి ఐదుగురు చొప్పున టాపర్స్ ను ఎంపిక చేసి ఈరోజు ఖమ్మం నగర కేంద్రంలోని మంచి కంటి భవనంలో జిల్లా స్థాయి టాలెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సార్ అండ్ బిజీఎన్ఆర్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ సారంపల్లి రాంబాబు టూ టౌన్ ఎస్ఐ వెంకటేష్ లు హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజు,ప్రవీణ్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ , ఖమ్మం డివిజన్ ప్రెసిడెంట్ త్రినాథ్ జిల్లా కమిటీ సభ్యులు సింధు సుశాంత్ నగర నాయకులు లోకేష్ లోహిత్ కుమార్ శ్యామ్ జానీ పాషా జానీ అశోక్ సాయి హారిక కీర్తన నవ్య పూజిత తదితరులు పాల్గొన్నారు.




# రూ.273 కోట్ల జీజీహెచ్ నిర్మాణ పనులపై కలెక్టర్ ప్రావిణ్య ఆకస్మిక తనిఖీ

- జీజీహెచ్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి: కలెక్టర్ ప్రావిణ్య
- నూతన జీజీహెచ్ నిర్మాణంపై కలెక్టర్ ప్రత్యేక పర్యవేక్షణ
- జీజీహెచ్ నిర్మాణంమెడికల్ కళాశాల స్పోర్ట్స్ పనులపై కలెక్టర్ సమీక్ష
- జిల్లా వైద్య సేవల మెరుగుదలకు కలెక్టర్ ప్రావిణ్య దృష్టి



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 05:** జిల్లాలో ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరచే లక్ష్యంతో నిర్మాణంలో ఉన్న రూ.273 కోట్ల విలువైన నూతన ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని జిజిహెచ్ ఆసుపత్రి నిర్మాణ పనులతో పాటు మెడికల్ కళాశాలలో జరుగుతున్న స్పోర్ట్స్ అభివృద్ధి పనులను సమీక్షిస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పాత భవనంలో ఉన్న వంద పడకలను, టీ హబ్ను ఇతర ప్రాంతాలకు మార్చి భవన నిర్మాణ పనులను వేగంగా కొనసాగించాలని సూచించారు. అనంతరం మెడికల్ కళాశాలలో జరుగుతున్న క్రీడా అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. సిఎస్ఆర్ నిధులతో నిర్మాణం జరుగుతున్న ఈ స్పోర్ట్స్ సదుపాయాలను మూడు నెలల్లోపు పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థుల శారీరకాభివృద్ధి, ఆరోగ్య పరిరక్షణ మరియు క్రీడా ప్రతిభ పెంపొందించడంలో ఈ సదుపాయాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఇక జిజిహెచ్‌లోని యూడీఐడి వార్డు, కేన్సర్ డే కేర్ సెంటర్ను కూడా కలెక్టర్ పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా వైద్యాధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత పాటిస్తూ నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వసంతరావు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మురళీకృష్ణ, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీతమ్మ సహనం, సేవాభావం అందరికీ ఆదర్శం

- సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ బ్యూరో):** నేలకొండపల్లి మండల పరిధిలోని భైరవునిపల్లి గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకురాలు కనకబండి సీతమ్మ సహనం, సేవాభావం నేటి తరానికి ఆదర్శమని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. గురువారం భైరవునిపల్లి గ్రామంలో కనకబండి సీతమ్మ సంస్మరణ సభను పార్టీ గ్రామ శాఖ మండల కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి పార్టీ నాయకులు, శ్రేణులు నివాళులర్పించారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, గ్రామ శాఖ కార్యదర్శి బాలిన కృష్ణంరాజు అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ రామాయణంలో సీతమ్మకు తన జీవితంలో ఎన్నో ఆటుపోట్లు అవాంతరాలు ఎదురైనా ఎంతో ఓపిక, సహనంతో అన్నింటిని అధిగమించిన పరిపూర్ణమైన వ్యక్తిగా మహాశక్తిగా యావత్ సమాజానికే స్ఫూర్తిగా నిలిచినట్లుగా మనం చదువుకున్నామన్నారు. కానీ మన కనకబండి సీతమ్మ ఓపిక, సహనానికే పరిమితం కాకుండా జీవితంలో ఎదురైన కష్టాలు, కడగండ్లను ఎదుర్కొనేందుకు ధైర్య సాహసాలను ప్రదర్శిస్తూ ముందుకు నడిచారన్నారు. కనకబండి సీతమ్మ గడిచిన 35 ఏళ్లుగా పార్టీ అభివృద్ధి, మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించిన తీరుని అతి దగ్గరగా చూసామన్నారు. ఆమె పోరాట పటిమా, ఉద్యమ స్ఫూర్తి నేటి సమాజానికి ఆదర్శనీయమన్నారు. సితయ్య పార్టీలో జిల్లా నాయకుడుగా ఎదగడానికి, గ్రామంలో సర్పంచ్ గా ప్రజల ఆదరణ పొందడంలో సీతమ్మ ఆయనకు వెన్నుముకలా నిలిచారని కొనియాడారు. గ్రామంలో సిపిఐని అగ్రభాగాన నిలపడంలో సీతమ్మ పార్టీకి అందించిన సలహా, సూచనలు అత్యంత ప్రాధాన్యత కలిగి ఎంతగానో దోహదం చేశాయన్నారు. సీతమ్మ పార్టీ పట్ల అత్యంత విశ్వాసం, అంకితభావంతో నిబద్ధతగా పనిచేసిన వ్యక్తిగా ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. సీతమ్మ పార్టీ అభివృద్ధి కోసం, సమాజం కోసం చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ, ఆమె ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త ప్రజా సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఆమె మృతికి మరోసారి సంతాపం ప్రకటించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్, సిద్దినేని కర్ణకుమార్, ఐజేయు జిల్లా ఉపాధ్యక్షులు పోలంపల్లి నాగేశ్వరరావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, మండల కార్యవర్గ సభ్యులు కర్నాటి నళినిరాణి, పాల్తియ శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ గుండపనేని లక్ష్మణరావు, ఉప సర్పంచ్ ఆలేటి ఉమామహేష్, గ్రామశాఖ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల పనులు ప్రారంభించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 05(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని మార్కండేయ కాలనీలో ఈరోజు సీసీ రోడ్ల పనులకు కొబ్బరికాయ కొట్టి పానులను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి సీసీ రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సమస్య, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం మాజీ



ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి , గ్రామ ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి, వార్డ్ నెంబర్లు పందుల యాదగిరి గౌడ్, సూరపల్లి వెంకటేష్ , కట్ల వనజ భాస్కరాచారి, సభావత రఘునాయక్, సింగం బిక్షపతి, బల్లూరి శివసాగర్ , కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు చిలుకూరు అంజయ్య, చిలుకూరి శ్రీనివాస్, సిపిఐ నాయకులు దోర్నాల బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గునిగంటి రాజు గౌడ్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, సింగం కృష్ణ, బద్దం గిరి గౌడ్, ఎండి హర్షద్, వెంకటేష్ గుప్తా, బానోతు కిరణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి వార్షిక పరీక్షలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- విద్యార్థులు కష్టపడి ఉన్నత స్థాయికి చేరుకోవడమే తల్లిదండ్రులకు ఇచ్చే అతి పెద్ద బహుమతి
- భయం ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలకు హాజరు కావాలి
- విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం మెనూ ప్రకారం అందించాలి
- కోదాడ క్రాస్ రోడ్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులం (బాలికల) ను ఆకస్మికంగా తనిఖీ చేసి, పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షల పై అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం (ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో):** విద్యార్థులు ఏలాంటి భయం ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు. గురువారం ఖమ్మం రూరల్ మండలం కోదాడ క్రాస్ రోడ్ వద్ద గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులం (బాలికల) ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా తరగతి గదులు పరిసరాలను తిరుగుతూ మౌళిక సదుపాయాలు వంటగది పరిశుభ్రత ఆహార నాణ్యత నిల్వ విధానాలు స్టోర్ రూమ్‌లో ఉన్న బియ్యం పప్పులు కూరగాయలు కోడిగుడ్లు ఇతర సరుకుల సామగ్రిని తనిఖీ చేసి రికార్డు లెక్కలను క్షుణంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న కామన్ మెనూ ప్రకారం వండుతున్న ఆహారం అన్నం కూరలను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా ముచ్చటించి పాఠశాలలో కల్పిస్తున్న వసతుల గురించి మెస్ కమిటీ వ్యవహారాలపై వివరాలు అడిగి తెలుసుకుని కమిటీ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మెనూకు అనుగుణంగా నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ పదవ తరగతి గది సందర్శించి, విద్యార్థులతో ముచ్చటించారు. ఏలాంటి భయం, ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలకు సిద్ధం కావాలని హితబోధ చేస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విద్యార్థులు చదువు పై దృష్టి పెట్టి పరీక్షలకు హాజరు కావాలని, పరీక్షలకు మరో 9 రోజులు ఉందని, ఉన్న సమయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మనం ఎంత సమయం చదువుతున్నాం అనే దానికంటే ఎంత శ్రద్ధగా చదువుతున్నా మనేది చాలా ముఖ్యమని తెలిపారు. ఉపాధ్యాయుల సహకారం తీసుకుంటూ పరీక్షలకు బాగా సన్నద్ధం కావాలని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని కలెక్టర్ సూచించారు. పదవ తరగతి మెయిన్ పరీక్షల కంటే ముందు



వీలైనంత మేర అధిక సంఖ్యలో ప్రీ ఫైనల్ పరీక్షలు రాయాలని తెలిపారు. పరీక్షలు అధికంగా రాయడం వల్ల తుది పరీక్షలను ఎటువంటి ఒత్తిడి లేకుండా సులభంగా రాయగలుగుతామని అన్నారు. మనం చదివిన దానికంటే రాసిన అంశాలు అధికంగా గుర్తుండిపోతాయని కలెక్టర్ తెలిపారు. ఒత్తిడి ని అధికమిచ్చేందుకు కొంత సమయం శ్వాస సంబంధిత వ్యాయామాలు, యోగా లాంటివి విద్యార్థులు క్రమం తప్పకుండా చేయాలని సూచించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు నిద్రలేకుండా ఎట్టి పరిస్థితుల్లో ఉండవద్దని, ప్రతి రోజు కనీసం 7 నుంచి 8 గంటల పాటు మంచి నిద్ర ఉండాలని తెలిపారు. బయట ఆహారం తీసుకోవద్దని, బయట ఎక్కువ తిరగవద్దని, మంచినీరు తగినంత త్రాగాలని, ఆర్యోగంగా ఉంటే చదువు మీద దృష్టి పెడుతామని కలెక్టర్ సూచించారు. మనం చదువు పై నమ్మకంగా ఉంటూ పరీక్షలకు హాజరైతే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. నెల రోజుల పాటు పదవ తరగతి పరీక్షలు ఉంటాయని, విద్యార్థులు ఏకాగ్రతతో సిద్ధమైతే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసీవో జ్యోతి, ప్రిన్సిపాల్ కె. శ్రీ లత, వైస్ ప్రిన్సిపాల్ డి. సంధ్యారాణి, ఉపాధ్యాయులు సిహెచ్. ఎల్లీశ్వరి, జి. సంధ్యారాణి, కె. విజయలక్ష్మి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు ఇచ్చేవరకు విశ్రమించేది లేదు : చిగిరింత నరసింహారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ పరిధిలోని బాలాపూర్ డివిజన్ ఆర్సీఐ ముందు భూములు కోల్పోయిన నిర్వాసితులకు మద్దతుగా బాలాపూర్ అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి. ఈ సందర్భంగా కార్యక్రమంలో మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో భూములు తీసుకొని సంస్థను స్థాపించడం జరిగిందని భూములు కోల్పోయిన 96 కుటుంబాలకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి మోసం చేసిందని అన్నారు. అందరం ఏకతాటిపై ఉండి ఉద్యోగాలు వారికి ఇప్పించే వరకు విశ్రమించేది లేదని చిగురింత నరసింహ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, నాయకులు బాలింగని జంగయ్య, కోలన్ తిరుపతి రెడ్డి, మేకల సంజీవ, నిరుడు శ్రీరాములు, టేకుల శశిధర్ రెడ్డి, క్యారగరి శ్రీధర్, పగడాల ఉమేష్ అఖిల పక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## నూతన రాజకీయ ప్రస్థానానికి సిద్ధం : కప్పాటి పాండురంగారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో కాలినడకన తిరుమల పయనం సందర్భంగా తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితపై కేంద్ర దర్యాప్తు సంస్థలు కుట్రపూరితంగా మోపిన అక్రమ కేసులను ఢిల్లీలోని రాస్ అవెన్యూ న్యాయస్థానం కొట్టివేయడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోందని



పాండురంగారెడ్డి అన్నారు. ఎటువంటి ఆధారాలు లేని, నిరాధారమైన ఆరోపణలతో పెట్టిన కేసులను న్యాయస్థానం క్లీన్ చిట్ ఇస్తూ తీర్పునివ్వడం సత్యానికి లభించిన విజయమని కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు. ఈ చారిత్రాత్మక విజయానంతరం, తన మొక్కును తీర్చుకునేందుకు కవిత తిరుపతి అలిపిరి నుంచి తిరుమల గిరులకు కాలినడక యాత్రను ప్రారంభించారని అన్నారు. కవితపై జరిగినది ముమ్మాటికీ రాజకీయ కుట్రేనని నేడు న్యాయస్థానం తీర్పుతో తేలిపోయింది. అగ్నిపరీక్షల్లో నెగ్గిన మేలిమి బంగారంలా కవిత బయటకు వచ్చారు. రాబోయే రోజుల్లో ప్రజా సేవే లక్ష్యంగా ఏర్పాటు చేయబోయే నూతన రాజకీయ పార్టీకి శ్రీవారి ఆశీస్సులు ఉండాలని ఈ మొక్కుబడి యాత్ర చేపట్టినట్లు కప్పాటి తెలిపారు.



## విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**తుర్కయంజాల్, మార్చి 5:** విద్యార్థులు లక్ష్యంతో చదివి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బీజేపీ తుర్కయంజాల్ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహ రెడ్డి ఆకాంక్షించారు. రాగన్నగూడ, తొర్రూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని 10వ తరగతి విద్యార్థులకు టీమ్ ఏఎన్ఆర్ ఆధ్వర్యంలో పరీక్షా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్షల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నర్సింహారెడ్డి విలువైన సూచనలు చేశారు. పదో తరగతి అనేది విద్యార్థి జీవితంలో కీలక దశ అని, క్రమశిక్షణతో చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులకు అవసరమైన రైటింగ్ ప్యాడ్స్ మరియు పెన్నులను అందజేసి వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, టీమ్ ఏఎన్ఆర్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలి

**తుర్కయంజాల్, మార్చి 5:** విద్యుత్ మీటర్ రీడర్ కార్మికులకు 30 రోజులు పని దినాలు కల్పించాలని ఇబ్రహీంపట్నం డివిజన్ తుర్కయంజాల్, ఇంజాపూర్ సెక్షన్ మీటర్ రీడర్ లు పేర్కొన్నారు. గురువారం ఆటోనగర్ లోని సరూర్ నగర్ సర్కిల్ కార్యాలయం ఆవరణలో విద్యుత్ మీటర్ రీడర్ కార్మికులు మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా కాంట్రాక్టర్ల ద్వారా ఫీస్ రేట్ పద్ధతిన స్పాట్ బిల్లింగ్ మీటర్ రీడర్ లుగా పని చేస్తున్నామన్నారు. మీటర్ రీడర్ లకు ఉద్యోగ భద్రత కల్పించి, సమాన వేతనాలు పెంచాలన్నారు. 5 రోజులుగా ధర్నా చేస్తున్నా ఇబ్రహీంపట్నం డివిజన్ విద్యుత్ అధికారులు కనీసం పట్టించుకోవడం లేదన్నారు. ఫేక్ ఆర్డర్ కాపీ చూపించి పనిలో చేరాలని ఇబ్రహీంపట్నం డివిజన్ విద్యుత్ అధికారులు తమపై ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. వెంటనే పనిలో చేరి బిల్లులు వసూలు చేయాలని, లేకపోతే పనిలో నుంచి తొలగిస్తామని డివిజన్ డీఈ, ఏడీ, ఏఈలు తమను బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలగమల్ల గణేష్, పవన్, సభ్యులు శివ, రాకేష్, శ్రీకాంత్, ప్రవీణ్, నవీన్, శ్రీధర్, వి. శివ, గణేష్, సురేష్, నర్సింహా, బాల కృష్ణ, దేవులాల్, మోహన్, సతీష్, కశిరం, రాజు, వినోద్, ఎస్ అనిల్, రాజకుమార్, టి. అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# పాత పద్ధతిలోనే ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

- వి.బి.జి రామ్ జి రద్దు చేయాలి
- వ్య.కా.స రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహా
- రామన్నపేట ఎంపీడీఓ కార్యాలయం ముందు వ్యకస మహాధర్నా



**రామన్నపేట, మార్చి 05(క్రైమ్ మిర్రర్):** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి గ్రామీణ పేదలకు ఉపాదిని దూరం చేసేందుకే విబిజి రాంజీ ని బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహా, జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య అన్నారు. ఇటీవల మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన బిజీ రాంజీ ని రద్దుచేసి మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని కనీస వేతనం రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని రామన్నపేటలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు ఉపాధి కూలీలతో మహా ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాది హామీ చట్టాన్ని సమూలంగా మార్పు చేసి కేంద్ర ప్రభుత్వం గ్రామీణ పేదలకు ఉపాధిని అందించి ఆర్థిక వెసులుబాటు కల్పించే బాధ్యత నుండి తప్పించుకోవడం కోసమే పేరు మార్చిందని అన్నారు. ఉపాధి హామీ చట్టం కోట్లాది గ్రామీణ పేదలకు జీవించే హక్కు, బతికే ఆధారము, బేరం ఆదేశక్తి ఇచ్చిందని అన్నారు. కొత్త చట్టంలో హక్కులు లేవని, హామీ లేదని, భద్రత అసలే లేదని ఆవేదన వెలిబుచ్చారు. మోడీ ఉపాధి హామీ స్థానంలో కార్పొరేట్ల లాభాల పథకము తీసుకొచ్చారని అన్నారు. పాత చట్టము ప్రజలకు ఉపయోగపడితే మోడీ తెచ్చిన జిరాంజీ చట్టము గ్రామీణ ధనిక వర్గాలకు, భూసామలకు ఉపయోగపడుతుందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం జిరాంజి చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కార్మికులు ఎండకు ఎండుతూ నిలువ నీడ లేక, తాగడానికి నీళ్లు లేక, చేసిన పనికి వారం వారం డబ్బులు రాక, కూలి ఎంతొస్తుందో కూడా తెలియని అయోమయంలో ఉన్నారని అన్నారు. రామన్నపేట మండలంలో గత సంవత్సరము నుండి పే స్లిప్ ఇవ్వరు, జాబు కార్డులో నమోదు చేయరు ఇదేమని అడిగితే పట్టించుకునే నాధుడే ఉండడని అన్నారు. కొంతమంది ఏపీవోలు జిల్లాలో పది సంవత్సరాల నుండి ఒకే మండలంలో పనిచేయడం వల్ల ఉపాధి హామీ కూలీల కష్టసుఖాలను, వారి యొక్క సమస్యలను పట్టించుకునే విధంగా లేరని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సుదీర్ఘకాలం ఒకే మండలంలో పనిచేస్తున్న ఉపాధి హామీ సిబ్బందిని, అధికారులను మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మునిపంపుల, దుబ్బాక గ్రామ సర్పంచులు బొడ్డుపల్లి వెంకటేశం, గట్టు నర్సింహా, రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు బోయిని ఆనంద్, గన్నేబోయిన విజయభాస్కర్,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరేళ్ళ నర్సింహా చారి, కందుల హనుమతు, జంపాల అండాలు, కల్లూరి నగేష్, మాజీ వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్,మండల కమిటి సభ్యులు ఆవనగంటి నగేష్,ఎండీ రషీద్,ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు గంటెపాక శివ కుమార్,వ్యవసాయ కార్మిక సంఘం, ప్రజా సంఘాల నాయకులు ఆవనగంటి స్వామి, గోగు లింగస్వామి,గుండాల ప్రసాద్,పల్లె సత్యం,పుట్టల ఉదయ్,కొమ్ము అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాత పద్ధతిలోనే ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

- వి.బి.జి రామ్ జి రద్దు చేయాలి
- వ్య.కా.స రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహా
- రామన్నపేట ఎంపీడీఓ కార్యాలయం ముందు వ్యకస మహాధర్నా

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 05:**మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి గ్రామీణ పేదలకు ఉపాదిని దూరం చేసేందుకే విబిజి రాంజీని బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహా,జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య అన్నారు.ఇటీవల మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన విబిజి రాంజీని రద్దుచేసి మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని కనీస వేతనం రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని రామన్నపేటలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు ఉపాధి కూలీలతో మహా ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాది హామీ చట్టాన్ని సమూలంగా మార్పు చేసి కేంద్ర ప్రభుత్వం గ్రామీణ పేదలకు ఉపాధిని అందించి ఆర్థిక వెసులుబాటు కల్పించే బాధ్యత నుండి తప్పించుకోవడం కోసమే పేరు మార్చిందని అన్నారు. ఉపాధి హామీ చట్టం కోట్లాది గ్రామీణ పేదలకు జీవించే హక్కు, బతికే ఆధారము, బేరం ఆదేశక్తి ఇచ్చిందని అన్నారు. కొత్త చట్టంలో హక్కులు లేవని,హామీ లేదని,భద్రత అసలే లేదని ఆవేదన వెలిబుచ్చారు.మోడీ ఉపాధి హామీ స్థానంలో కార్పొరేట్ల లాభాల పథకము తీసుకొచ్చారని అన్నారు.పాత చట్టము ప్రజలకు ఉపయోగపడితే మోడీ తెచ్చిన విబిజి రాంజీ చట్టము గ్రామీణ ధనిక వర్గాలకు,భూసాములకు ఉపయోగపడుతుందని అన్నారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం విబిజీ రాంజి చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ కార్మికులు ఎండకు ఎండుతూ నిలువ నీడ లేక,తాగడానికి నీళ్లు లేక,చేసిన పనికి వారం వారం డబ్బులు రాక,కూలి ఎంతొస్తుందో కూడా తెలియని అయోమయంలో ఉన్నారని అన్నారు.రామన్నపేట మండలంలో గత సంవత్సరము నుండి పే స్లిప్ ఇవ్వటం లేదని, జాబు కార్డులో పని చేసిన రోజులను నమోదు చేయడం లేదని ఇదేమని అడిగితే పట్టించుకునే నాధుడే ఉండడు అని అన్నారు.కొంతమంది ఏపీవోలు జిల్లాలో పది సంవత్సరాల నుండి ఒకే మండలంలో పనిచేయడం వల్ల ఉపాధి హామీ కూలీల కష్టసుఖాలను,వారి యొక్క సమస్యలను పట్టించుకునే విధంగా లేరని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సుదీర్ఘకాలం ఒకే మండలంలో పనిచేస్తున్న ఉపాధి హామీ సిబ్బందిని,అధికారులను మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మునిపంపుల, దుబ్బాక గ్రామ సర్పంచులు బొడ్డుపల్లి వెంకటేశం,గట్టు నర్సింహా,రైతు సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు బోయిని ఆనంద్,గన్నేబోయిన విజయభాస్కర్,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరేళ్ళ నర్సింహా చారి,కందుల హనుమతు,జంపాల అండాలు, కల్లూరి నగేష్,మాజీ వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్,మండల కమిటి సభ్యులు ఆవనగంటి నగేష్, ఎండీ రషీద్,ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు గంటెపాక శివ కుమార్,వ్యవసాయ కార్మిక సంఘం మరియు ప్రజా సంఘాల నాయకులు ఆవనగంటి స్వామి, గోగు లింగస్వామి,గుండాల ప్రసాద్,పల్లె సత్యం,పుట్టల ఉదయ్,కొమ్ము అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.






## రజక సంఘం భవనం కు ఫ్యాన్లు అందజేత

**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) మార్చ్ 05:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గురువారం రోజున మండల కేంద్రంలోని రజక సహకార సంఘం భవనంకు ఎలిమినేటి వెంకటయ్య స్మారకార్థం వారి కుమారులు స్వామి,మచ్చగిరి ఐదు ఫ్యాన్లను బహుకరించారు. ఈ సందర్భంగా దాతలను రజక సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎలిమినేటి మురళీకృష్ణ, పైళ్ల ప్రశాంత్, మాజీ అధ్యక్షుడు వేలిమేకన్నె సత్యనారాయణ, నాయకులు ఎలిమినేటి నరేష్, ఎలిమినేటి ఎలేందర్, స్వామి, సత్తయ్య, రాములు, ఉప్పలయ్య, చంద్రయ్య, మహేష్, అభినయ్, నితిన్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కలెక్టర్ ని కోరిన మున్సిపల్ చైర్పర్సన్



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 06:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలో గురువారం రోజు ప్రభుత్వ కార్యాలయాల తనిఖీకి విచ్చేసిన జిల్లా నూతన కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ చైర్పర్సన్ బీజని బాలమణి భాస్కర్.బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా వచ్చిన కలెక్టర్ అనురాగ్ జయంతిని మున్సిపల్ చైర్పర్సన్ బీజని బాలమణి భాస్కర్ శాలువాతో సత్కరించారు.అనంతరం వారు కలెక్టర్ ని మున్సిపాలిటీ అభివృద్ధికి సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు తహశీల్దార్ వలిగొండ ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ కె శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన కలెక్టర్

**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) మార్చి 06:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో గురువారం రోజు ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.రోగులకు అందుతున్న సేవలు,ఉన్న వసతుల పరిశీలన, గర్భిణీలు,బాలింతలకు అందుతున్న పోషకాహారం గురించి వారినే అడిగి తెలుసుకున్న కలెక్టర్ అనురాగ్ జయంతి.వీరివెంటా తహశీల్దార్ వలిగొండ ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ కె శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

